


## యుద్ధప్రాతిపదికన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



బుచ్చి డిసెంబర్ 8ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 16 వవార్డులో తుఫాన్ కారణంగా చెట్లు, విద్యుత్‌స్తంబాలు పడిపోయాయి. విద్యుత్‌కి అంతరాయం కలిగింది. ఈ విషయం విద్యుత్‌శాఖ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ తెలిపారు. వెంటనే స్పందించిన విద్యుత్‌శాఖ వారు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయడం జరిగిందని చెప్పారు.అలాగే తన వార్డులో పడిపోయిన చెట్లు అన్ని తొలగించేందుకు,అక్కడ పరిస్థితులు చక్కదిద్దేందుకు కృషి చేసిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజకు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## దెబ్బతిన్న ఉద్యాన పంటలు పరిశీలన



**సైదాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో సైదాపురం మండలంలోని చాగణం, గులించర్ల, మొలకలపూండ్ల గ్రామంలో దెబ్బతిన్న నిమ్మ, అరటి తదితర ఉద్యానవన పంటలను ఆ శాఖ మండల అధికారి ఆనంద్ శుక్రవారం పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను పూర్తి స్థాయిలో పరిశీలించి పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని ఆనంద్ తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకులు సాయిప్రతాప్, సుబ్బారావు, పుష్ప రైతులు ఉన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న ఇరిగేషన్ ఆర్‌అండ్‌బి స్థలాలు



**తోటపల్లిగూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలం చింతోపు ఆంజనేయపురం పరిసర ప్రాంతంలో సర్వే నెంబరు 28,22కు సంబంధించి నీటిపారుదల శాఖ రోడ్డు మార్జిన్ స్థలం ఏకంగా స్థానికులు వ్యాపారం కొరకు పక్కా నిర్మాణం తలపెట్టడాన్ని స్థానిక గ్రామస్తులు విమర్శిస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో రోడ్డు విస్తరణ సమయంలో ఈ ఆక్రమణ అడ్డంకిగా మారి ట్రాఫిక్‌కు అవరోధంగా మారుతుందని స్థానికులు తెలిపారు. ఇరిగేషన్ కెనాల్ పక్కన చేపట్టిన అక్రమ నిర్మాణాలు భవిష్యత్తులో ప్రమాదకరంగా మారుతుందన్న అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తపరిచారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి అనుమతి లేని ఆక్రమణలు అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వరద ప్రాంతాల్లో రాయల్‌ఎన్‌ఫీల్డ్ విస్తృతసేవలు

**నెల్లూరు,డిసెంబరు8 ప్రభాతవార్త-విద్య** ఇటీవల తుఫాను దాటికి నష్టపోయిన తమ వినియోగదారులకు ఆదుకునేందుకు తమ సేవలను విస్తృతం చేయనున్నామని రాయల్‌ఎన్‌ఫీల్డ్ చీఫ్ కమర్షియల్ అధికారి యద్వీందర్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పుద్దిచేరిలోని కోన్ని ప్రాంతాల్లో మిచౌంగ్ తుఫానుతో తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఇందులో తమ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సమగ్ర వాహన తనఖీలతోపాటూ ఉచిత టోయింగ్ సేను తమ సంస్థ తరపున అందిస్తున్నామన్నారు. ఈ సేవలను విని యోగించుకోవాలనుకునే వినియోగదారులు 18002100007కు కాల్ చేయ్యాలన్నారు.ఈ సౌకర్యం నేటి నుండి డిసెంబరు 20వ తేదీ వరకు అందుబాటులోఉంటుందని, ఈలోపు వినియెగదారులు వారి పేర్లను నమెదు చేసుకోవాలని సూచించారు. మోకానిక్ సహాయం, ప్రాసెసింగ్, బిమా క్లెయిం, మూల్యాంకనం వంటి వాటితో తమ సంస్థ వినియోగదారలకు అండగా నిలువనుందన్నారు. ఈ కష్టకాలంలో తమ వినియో దా రులకు అండగా నిలవాల్సినబాధ్యత తమపై ఉందన్నారు. పరిస్థితి త్వరలోనే సాధారణ స్దితికి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ సేవలపై తమ వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నామని,అందరూ ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెరిఫికేషన్ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించండి



నెల్లూరు డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం ఓటర్ వెరిఫికేషన్ చేసే సమయంలో ప్రతిఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 42, 43వ డివిజన్లలో అబ్దుల్‌అజీజ్ రివ్యూ సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు ఓటర్ నమోదుకు ఆఖరురోజు కావడంతో ఓటర్ నమోదు పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఓటర్ జాబితాలో ఓట్లులేనివారిని, 18ఏళ్ళు నిండినవారిని నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ వెరిఫికేషన్ సమయంలో అప్రమత్తంగా ఉండి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్‌బాబా, జిల్లా అధికార ప్రతినిధి సాబిర్‌ఖాన్, జాఫర్‌షరీఫ్, మొయినుద్దీన్, కాలేషా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో రాణించాలి



కలువాయి డిసెంబర్ 8 ప్రభాతవార్త విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో ముందుకు రావాలని సమాజంలో వికలాంగులను చిన్నచూపు చూడకుండా వారికి చేయూతనందించి ప్రోత్సహించాలని ఎంఇఒ,1,2 బాలకృష్ణారెడ్డి , శేషగిరిరావులు తెలిపారు. శనివారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్దానిక భవిత సెంటర్ నందు విభిన్నప్రతిభావంతుల కు ఆటలపోటీలు,డ్రాయింగ్ ,మ్యూజికల్ చైర్స్,రన్నింగ్ తదితర క్రీడలను నిర్వహించి ప్రోత్సహక బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో బివిఎన్ఆర్ జడ్‌పిహైస్కూల్,ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి అబ్బాస్‌అలీ ,కలువాయి ఐఆర్‌పికె విశ్వంత్ ఏ.భానుప్రియ,పిఆర్‌పి మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి రేణుక,విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయాలను సందర్శించిన తహశీల్దార్

**ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తిరుమలాపురం,వెంగల్ రావునగర్ గ్రామ సచివాలయాలను ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది 100'%బయోమెట్రిక్ కలిగి ఉండాలని వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు.సిబ్బంది డ్రస్‌కోడ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.సచివాలయ రికార్డులను పరిశీలించిన ఆయన గ్రామ భూసర్వేలలో వచ్చే అర్జీలను మండల అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి రైతులకు తగిన విధంగా సహాయ పడాలని సూచించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో వెంకట్,సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ మొదలైన అక్రమ తెల్లరాయి తవ్వకాలు





**సైదాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో అక్రమ తెల్లరాయి తవ్వకాలు మళ్ళీ మొదలయ్యాయి. గతంలో లాగే కొంత మంది అక్రమార్కులు రాత్రి పగలు తేడా లేకుండా యధేచ్ఛగా ప్రభుత్వ పట్టా భూములను కూడా వదలకుండా అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పుకుంటూ యంత్రాల సహాయంతో ఖనిజాన్ని వెలికి తీసి ప్రభుత్వానికి రూపాయి కూడా రాయితీ చెల్లించకుండా విలువైన తెల్లరాయి సంపదను దోచుకుంటున్నారు. మండలంలోని తిప్పిరెడ్డిపల్లి, పెరమాళ్ళపాడు, గులించర్ల, చాగణం, చాగణంరాజుపాలెం, పాలూరు రాజుపాలెం తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పట్టా అసైన్డ్‌మెంట్ భూముల్లో విచ్చలవిడిగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. పగలు మాత్రం రైతులకు సంబంధించిన భూముల్లో యంత్రాలను ఉంచి రాత్రికి ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు సాగిస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ తవ్వకాలను స్థానిక ప్రజలు ఎవరైనా అడ్డుకుంటే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ అధికార పార్టీ నాయకులమని బెదిరిస్తున్నారంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గులించర్ల గ్రామంలో ఓ రైతుకు సంబంధించిన అసైన్డ్‌మెంట్ పట్టా భూముల్లో అక్రమ తెల్లరాయి తవ్వుతున్న యంత్రాన్ని గుర్తించి స్థానికులు గ్రామ వీఆర్వోకి సమాచారం అందించడంతో తవ్వకాలు నిర్వహిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి అడ్డుకున్నారు. ఈ భూమి ప్రభుత్వ అసైన్‌మెంట్ అని, ఈ భూముల్లో ఖనిజాన్ని వెలికితీస్తే చర్యలు తీసుకుని రైతుకు సంబంధించిన అసైన్డ్‌మెంట్ పట్టా పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని వీఆర్వో సూర్య తెలిపారు. ఈ విషయమై పూర్తి నివేదికను తహశీల్దార్‌కు అందిస్తామని అన్నారు.

## నా కాల్ రికార్డు చేశారు



**నెల్లూరు డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** గిరిజన యువకుడు భానుచందర్‌ని విధుల్లోకి తీసుకోవాలని ఈ మధ్య నగరంలోని విద్యుత్‌శాఖ ఎస్‌ఈకి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్ళిన గిరిజన సంఘ రాష్ట్ర నాయకుడు కేసీ పెంచలయ్య కారును అర్థరాత్రి పోలీసులు స్వాధీనం చేసుకోవడం ఏమిటని గిరిజన సంక్షేమ శాఖాధికారిని ఫోను చేసి అడిగినందుకు ఆ ఫోనుకాల్ రికార్డుని సోషల్ మీడియాలో ఆమె పోస్టు చేసి నాపై అసత్యప్రచారాన్ని చేస్తోందని తెలుగుదేశం పార్టీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుబోలు మండలం వీరంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గిరిజనుడైన భానుచందర్‌ని విధుల్లోకి తీసుకోవాలని కోరిన కేసీ పెంచలయ్యపై, వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడడం మొదలుపెట్టాడని చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డాడు. అందుకు నిదర్శనం గిరిజన సంఘ నాయకుడు పెంచలయ్య కారు లోను కట్టలేదనే నెపంతో కావాలనే పోలీసుస్టేషన్‌లో పెట్టడం జరిగిందన్నారు. దాని విషయమై ఆశాఖ అధికారిణికి ఫోను చేశానని, ఆ రికార్డును పూర్తిస్థాయిలో విడుదల చేయాలని సోమిరెడ్డి డిమాండ్ చేశాడు. వ్యవసాయశాఖామంత్రి ఆ కాల్ రికార్డును పూర్తిగా విడుదల చేయకుండా నేను ఆమెను కావాలనే తిట్టినట్లు ప్రచారం చేయిస్తున్నాడని ఆరోపించాడు. పెంచలయ్య కారుతోపాటు దాదాపు 40మంది లోనులో రుణాలు పొందారని, వారందరు కూడా ఇప్పటి వరకు రుణం చెల్లిం చలేదని, అందుకు కారణం కరోనా నేపథ్యంలో ఎవరు కూడా రుణాలు చెల్లించలేదనే విషయాన్ని కూడా ఆమెకు నేను చెప్పడం జరిగిందన్నారు. వారి కార్లను ఎందుకు సీజ్‌చెయ్యలేదని ఆయన ప్రశ్నించాడు, గోవర్ధన్‌రెడ్డి చెప్పుడు మాటలువిని ఆమె నన్ను మీరు కావాలనే టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని అన్నాదన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా నా మాటలను రికార్డు చేయకూడదని, రికార్డు చేయడం చట్టరీత్యా నేమన్నాడు. వ్యక్తిగత ఇమేజ్‌ని డ్యామేజ్ చేసేందుకే, ఇలా కాకాణి ఆధ్వర్యంలో చేస్తోందన్నారు. గోవర్ధన్‌రెడ్డి ఏమి చేసినా జనంకోసం పోరా డుతా, జనం కోసం చస్తాను కాని ఇలాంటి బెదిరింపులకి భ యపడేదే లేదని సోమిరెడ్డి ఖరాఖండిగా చెప్పా రు.అధికారులారా కాకాణి మాటలువిని ఇప్పటికే చాలామంది కోర్టు వేళ్ళే పరిస్థితులు నెలకొన్నాయని, త్వరలోనే వారు జైలుకి కూడా పోవాల్సివస్తుందని, ఆవిషయాన్ని గుర్తుంచుకునిప్రవర్తించాలని అధికారులకు ఆయన సూచించాడు. పేదలకు 5వేల 300 ఎకరాల భూమిని ఇచ్చానని మంత్రి గోవర్ధన్‌రెడ్డి చెపుతున్నాడని, మూడువేల ఎకరాలు మాత్రమే రికార్డులలో ఉందన్నారు. మరో రెండువేల ఎకరాల భారీకుంభకోణంజరిగిందన్నారు. ఏదిఏమైనా ఐటిడిపిఓ మీద తానులీగల్‌గా పోరాటంచేస్తానని సోమిరెడ్డి తెలిపారు.

## కావలి టిడిపి సీటు కోసం పోటీపడుతున్న ఈ ముగ్గురు నేతలు కలిసిన వేళ !



**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే సీటు కోసం పోటీలు పడుతున్న ముగ్గురు నేతలు ఒకే చోట కూర్చోని సరదాగా కబుర్లు చెప్పుకుంటున్న సన్నివేశం అందర్ని ఆకర్షించింది. అందరి చూపు ఈ నేతల వైపే పడింది. కావలి జమ్మలపాళెం కళ్యాణమండపంలో జరిగిన వివాహానికి టిడిపి టికెట్ ఆశీస్తున్న ముగ్గురు నేతలు హాజరయ్యారు. ముగ్గురు పక్కపక్కనే కూర్చోని మాట్లాడుకున్నారు. ఈ దృశ్యం అందరి కంటపడింది. కావలి టిడిపి టికెట్ తనకు ఖరారైందని చంద్రబాబు ప్రచారం చేసుకోమని చెప్పారని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అనుయాయులు బహిరంగంగా చెబుతున్నారు. పలు రంగాల్లోని ప్రముఖులతో మంతనాలు సాగిస్తున్నట్లు కూడా ప్రచారం చేస్తున్నారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టికెట్ తనదేనంటూ బహిరంగంగా చెప్పడం తెలిసిందే. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ నిస్తేజానికి గురైన తరుణంలో తనకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చంద్రబాబు ఇచ్చారని మాలేపాటి పదేపదే చెబుతున్నారు. ఈ రెండు సంవత్సరాలు పార్టీకి పూర్వవైభవం తేవడంలో మాలేపాటి పాటుపడ్డాడని కొంతమంది టిడిపి నేతలు, ఆయన అనుయాయులు బహిరంగంగా చెబుతున్నారు. అంతేకాకుండా మాలేపాటి సామాజిక వర్గం మాలేపాటికే టికెట్ ఇవ్వాలని వత్తిడులు తెస్తున్న విషయం కూడా ప్రచారం సాగుతుంది.వీరిద్దరిది ఇలావుంటే పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ కావలి టికెట్ రేస్‌లో వున్నారు. ఆయన నియోజకవర్గంలోని పలు మండలాలలో పర్యటిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. తుఫాన్ సహాయక చర్యల్లో పాల్గొని తనవంతు కర్తవ్యంగా బాధితులను ఆదుకుంటున్నారు. కావలి టిడిపి టికెట్ రేసులో ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ రాజకీయ పావులు కదుపుతున్న ఈ ముగ్గురు నేతలు ఒక్కసారిగా పక్కపక్కన కూర్చోని ముచ్చట్లతో కూడిన కబుర్లు చెప్పుకోవడం అందర్ని ఆకర్షించింది.ఈ ముగ్గురిలో టికెట్ ఎవరికి వచ్చినా కలిసి పనిచేస్తారా లేదా అన్నది వేచిచూడాల్సిందే.

# మిచౌంగ్ తుఫాన్ బాధితుల్ని వెంటనే ఆదుకోవాలి



కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త కావలి పట్టణంలో మిచౌంగ్ తుఫాన్‌కు గురైన బాధితుల్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపియం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపియం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. ఈ తుఫాన్ సందర్భంగా ఇబ్బందులు పడుతున్న పేదల కాలనీలను సిపియం పార్టీ బృందం పరిశీలించిందన్నారు. నాలుగు రోజుల పాటు పేద ప్రజలు పడుతున్న అవస్థలు తెలుసుకున్నామన్నారు. ఈ తుఫాన్‌కు కూలిపోయిన ఇళ్లు, ఈ కాలనీల పరిస్థితుల్ని ఆర్డీవోకు వివరించామన్నారు. నాలుగు రోజుల పాటు ఈ కాలనీలలో పేద ప్రజలు నానా అవస్థలు పడ్డారన్నారు. ఈ తుఫాన్‌కు కొన్ని ఇళ్లు కూలిపోయాయన్నారు. మరికొన్ని ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఇళ్లలోకి నీరు రావడంతో ఆ వీధులన్ని జలమయ్యాయన్నారు.కొన్ని రోజుల పాటు పేద ప్రజల జీవనానికి ఇబ్బంది జరిగిందన్నారు. అధికారులు మునక ప్రాంతాన్ని పరిశీలించి అంచనాలు వేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. బాధితుల్ని గాలికొదిలేశారన్నారు. తుఫాన్‌కు నష్టపోయిన పేదల్ని ఆదుకోవాలని ప్రభుత్వం ఒకవైపు చెబుతున్నా పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన పేదల వివరాలు సేకరించి ఆదుకోవాలన్నారు. కూలిపోయిన ప్రతి ఇంటికి 25 వేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి పది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి 50 కేజిల బియ్యం, నిత్యావసర వస్తువులు, బట్టలు అందజేసి బాధితులను ఆదుకోవాలన్నారు. తుఫాన్ బాధితుల్ని వెంటనే ఆదుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపియం నేతలు వై.కృష్ణమోహన్,మధుసూదన్‌రావు, బోగిశెట్టి కృష్ణయ్య, కె.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపు శివాలయంలో సామూహిక పూజ

**కలువాయి డిసెంబర్ 8 ప్రభాతవార్త** మండల కేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీరాజారాజేశ్వరీ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్దానం నందు ఆదివారం 108 మంది దంపతులతో సామూహిక పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతి ఏడాదిలాలే నిర్వహించే సామూహిక పూజా కార్యక్రమం ఆలయ నిర్వాహకులు కెవి నరసింహారావు ఆశీస్సులతో శివభక్త మండలి ఆద్వర్యంలో వేదపండితుల చే వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలి పారు.ఈకార్యక్రమంలో భాగంగా స్వామి వారికి పంచామృతాభిషేకం,భస్మాభిషేకం,అదేవిధంగా అమ్మవారికి కుంకుమపూజ జరగనున్నట్లువారు తెలిపారు.భక్తులకు ఉచిత పూజా సా మాగ్రితోపాటు అన్న ప్రసాదవితరణ కార్యక్రమాన్ని భక్తమండలి ఆద్వర్యంలో నిర్వహించడంజరుగుతుందని తెలిపారు.

## బూత్‌లెవెల్ ఆఫీసర్స్‌తో సమావేశం



సంగం డిసెంబర్ 8 ప్రభాతవార్త సంగం తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు నాగరాజు బూత్‌లెవెల్ ఆఫీసర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీఓటర్స్‌పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఒకే ఫోటో ఇద్దరు వ్యక్తులకు ఉంటే వాటి సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదే విధంగా ఒకే వ్యక్తికి వేరువేరు ప్రాంతాలలో రెండు ఓట్లు ఉండడాన్ని గుర్తించి ఒకే ప్రాంతంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్‌కుమార్,సిబ్బంది పాల్గొన్నారుజ

## మేకపాటి చొరవతో రహదారికి మరమ్మత్తులు

**వింజమూరు,డిసెంబర్8,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి చొరవతో వింజమూరు బిసికాలనీలోని రహదారికి మరమ్మత్తులను చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు వింజమూరు-చాకలికొండకు వెళ్ళే ప్రధాన రహదారి మోకాటిలోతు గుంటలు ఏర్పడి రోడ్డుపై నీరు నిల్చి పోవడంతో ఆ ప్రాంత వాసులు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, వైసిపి నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, భోజనపు గోపి , జిల్లా వైసిపి ప్రచార ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ళడంతో వారు ఇన్‌చార్జ్‌మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి సమస్యను వివరించారు. దాంతో స్పందించి ఆయన వెంటనే వెట్‌మిక్స్‌ను తోలించి రోలర్‌తో చదును చేయించి సమస్యను పరిష్కరించారు. అంతేకాకుండా త్వరలోనే రహదారి పూర్తిస్థాయి మరమ్మత్తులకు మంజూరైన నిధులతో ఆర్‌అండ్‌బి అధికారులతో పనులు చేయిస్తామని వారు తెలిపారు. సమస్యను పరిష్కరించడంతో ఆ ప్రాంతవాసులు మేకపాటి కి జేజేలు పలికారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, నల్లగొండ్ల రాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## స్నేహశీలి వీఆర్‌ఓ నాగరాజు

**వింజమూరు,డిసెంబర్8,ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్‌కు చెందిన వీఆర్‌ఓ దివంగత ఆత్మకూరు నాగరాజు విగ్రహాన్ని అశోక్‌నగర్ కాలనీలశుక్రవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరికట్ల సురేంద్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజు విధిని ర్వహణలో సహ ఉద్యోగులతో స్నేహశీలిగా ఉంటూ గొప్ప పేరు తెచ్చుకున్నాడని అలాంటి వ్యక్తి విగ్రహా న్ని ఆవిష్కరించడం గొప్ప విషయమన్నారు. గత సంవత్సరం జలదంకి మండలంలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెందాడని ఆయన గుర్తుగా కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి దారా వెంకటరమణయ్య, సహాధ్యక్షుడు మద్దు హజరత్తయ్య, కావలి డివిజన్ ప్రధాన అధ్యక్షుడు గొల్ల కేశవులు, రొడ్డా ఆదిశేషయ్య, వింజమూరు మండల అధ్యక్షుడు కె.రమణయ్య, ప్రధాన కార్యదర్శి సన్నుబోయిన హజరత్తయ్య, కుటుంబ సభ్యులు టి.జగన్మోహన్, శారద, ప్రతిమ, టి.మహేంద్ర, పరిమళాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు కనికరించి న్యాయం చేయాలి

**వింజమూరు ,డిసెంబర్8,ప్రభాతవార్త :** వింజమూరు రెవెన్యూ అధికారులు కనికరించి తన తల్లికి సంబంధించిన భూమి ని అక్రమ సాగునుంచి రక్షించాలని మీసాల గంగరాజు కోరారు. గుండెమడకలకు చెందిన మీసాల వెంకటసుబ్బమ్మకు 2002లో ప్రభుత్వం సర్వే నెంబరు 1.72ఎకరాల పొలాన్ని మంజూరు చేసిందని, భూమి మంజూరైన రెండుమూడు సంవత్సరాలు సాగుచేశామని, వ్యవసాయం కలిసిరాక నష్టాలు రావడంతో బ్రతుకుదెరువుకోసం వెళ్ళి వచ్చే సరికి తన తల్లికిచెందిన భూమిని వేరే వాళ్ళు ఆక్రమించుకొని సాగుచేసుకుంటూ తమను బెదిరిస్తున్నారని గంగరాజు వాపోయాడు. ఆక్రమణల గురించి గతంలో జిల్లా పాలనాధికారికి, ఆర్‌డిఓకు , తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భూహక్కు పథకాన్ని అమలు చేస్తుండడంతో తమ పేరును రెవెన్యూ అధికారులు పక్కనపెట్టారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ భూమికి అన్ని హక్కులు కల్పించాలని ఆయన కోరారు.

## అంగన్‌వాడీ సహాయకుల ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానం

వింజమూరు ,డిసెంబర్8,ప్రభాతవార్త :వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 4 అంగన్‌వాడీ హెల్పర్‌పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరుఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ పద్మజాకుమారి తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలోని కలిగిరి మండలం రాజుపాళెం ఒసి, వీర్నకల్లు ఒసి, జలదంకి మండలం ఆదిరెడ్డిపాళెం ఒసి, తిమ్మసముద్రం ఎస్సీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. 10వ తరగతి పాసై, 21నుండి35లోపు వయసు కలిగి ఉండాలని , స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలని ఆమె తెలిపారు. 9నుండి 19వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## మెట్టపైర్లుపై సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**వలేటివారిపాలెం డిశంబరు 8,ప్రభాతవార్త** మెట్టపైర్లుపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కందుకూరు వ్యవసాయ శాఖ సహాయసంచాలకులు పి.అనసూయ రైతులుకు విజ్ఞప్తిచేశారు. శుకృవారం మండలంలోని అత్తంటివారిపాలెంలోని వేసిన శనగ,మినుము, మిరప ఒటలను ఆమె స్దానిక వ్యవసాయశాఖ అధికారి హేంమత్ భరత్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత మినుము పూతపిందె దశలోనూ, మిరప కొమ్మలు ఏర్పాటు దశ, శనగ మెలకెత్తే దశలోనూ ఉందన్నారు. ఈ సమయములో రైతులు నీటిని పొలాల్లో నిలువు ఉండకుండా బయటికి పంపాలన్నారు.మినుము పంటకు 19:19: 19, 13:0:45 రకాల మందును తగు మోతాదులో పిచికారీ చేస్తే లాభదాయకంగా ఉంటుందన్నారు.శనగ పంట మరలా వేయాల్సి వచ్చిన రైతులుకు విత్తనాల సరఫరాకు ప్రతిపాదనలు చేయనున్నట్లు తెలిపారు.వ్యవసాయ అధికారి భరత్‌కుమార్ మాట్లాడుతూ పంటనమోదు చేసుకున్న రైతులకే సున్నా వడ్డీపంటరుణాలు లభిస్తాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత కొల్లూరి గోవిందయ్యతోపాటు పలువురు రైతులు ఉన్నారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తం -సర్పంచ్ అమరేశ్వరి

వలేటివారిపాలెం డిశంబరు 8,ప్రభాతవార్త అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి అన్నారు.ఇటీవల కురిసిన వర్షాల వలన అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఇందుకు సచివాలయ శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందులో బాగంగా శుకృవారం పోలినేనిపాలెంలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రభలకుండా జాగ్రర్తలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైసీపీ యువనేత అనుమోలు సుబ్బారావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అంకభూపాలపురంలో ముమ్మరంగా ఫాగింగ్

వలేటివారిపాలెం డిశంబరు 8,ప్రభాతవార్త దోమల నివారణ చర్యల్లో బాగంగా శుకృవారం అంకభూపాలపురం,రామచంద్రాపురం గ్రామాల్లో పాగింగ్ చర్యలు ముమ్మరంగా చేపట్టారు. సర్పంచ్ పెగడ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో దోమల నివారణ మందు పిచికారీ చేశారు.ఓవర్‌హెడ్‌ట్యాంకును క్లోరినేషన్ చేశారు.మురుగుకాలువల్లో వ్యర్ధపదార్ధాలను తొలగించారు.
ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిల్‌కుమార్ వైసీపీ నేతలు సర్పంచ్ భర్త పెగడ వెంకటేశ్వర్లు,వైసీపీ నేతలు బొమ్మరెడ్డి తిరుపతరెడ్డి,పల్లాల వెంకటేశ్వరరెడ్డి,బాపతు మాలకొండారెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అపరిశుభ్రతే అనారోగ్యానికి మూలమని వివరించారు.

## టిడిపి మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ రఫీని పరామర్శించిన మాలేపాటి



కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం దగదర్తి మండల అధ్యక్షుడు మహ్మద్ రఫీని నెల్లూరు వైద్యశాలలో టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం పరామర్శించారు. పొలం వివాదంలో గాయపడి నెల్లూరు వైద్యశాలలో రఫీ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకుని వైద్యశాలకు మాలేపాటి వెళ్లి పరామర్శించి వివరాలు సేకరించారు. మాలేపాటితో పాటు షఫి, జమీలా బేగం, మునీర్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారంనాడు ఆడుదాం ఆంధ్రా సామాగ్రి అందజేత



ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఈ నెల సోమవారం నుండి ఆడుదాం
ఆంధ్రా క్రీడా సామాగ్రి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,ఎంపీపీ మూలే పద్మజ విజయ్‌రెడ్డి,జడ్పిటిసి మోడి రామాంజనేయులు తదితర ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు క్రీడా స్ఫూర్తి కలిగిన ఔత్సాహికులు త్వరితగతిన ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఉదయగిరి మండల పరిధిలోని 12సచివాలయాల నుండి 17పంచాయతీలకు సంబంధించి గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడల గురించి ఇప్పటికే తెలియపరచడం జరిగిందని ఆమె తెలిపారు.క్రీడాస్ఫూర్తి కలిగిన యువకులు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొన తమ నైపుణ్యాన్ని తెలియపరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ



ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని స్త్రీ శక్తి భవన్‌లో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల పరిధిలోని 17పంచాతీల కార్యదర్శులు,సర్పంచ్‌లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఈవోపిఆర్డి ఎన్.మల్లికార్జున మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి దోహద పడే అంశాలపై సంబంధింత అధికారులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామ
పంచాయతీల పరిపాలన,సొంత నిధులు,నగదు నిర్వహణ,పంచాయతీల అభివృద్ధి,రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు.శిక్షణ పొందిన సర్పంచ్‌లు,కార్యదర్శులు శిక్షణ ఇచ్చిన అంశాలపై దృష్టి సారిస్తే గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తుందని గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని
తెలిపారు.పంచాయతీల నిర్వహణకు అవసరమైయ్యే నిధులు తమకుతామే సమకూర్చుకోగలిగినప్పుడు గ్రామాల అభివృద్ధి బలంగా ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శకునాలపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు

**ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు.తుఫాను కారణంగా ఈ మధ్య
కురిసన భారీ వర్షాలకు గ్రామంలో నిల్వ ఉన్న మురికినీరు వల్ల ప్రజలు అనారోగ్యాల భారన పడకుండా ముందస్తు చర్యగా బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్యపనులను మెరుగుపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ పారిశుద్ధ్య కార్మికులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ప్రతి



# వెంగల్‌రావునగర్‌కి సిమెంట్ బల్లల వితరణ



ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త ఉదయగిరి మండలం వెంగల్‌రావునగర్ గ్రామపంచాయతీలో షేక్.చిన్న ఫరిదా ఖాజావలీ భార్య ఖాజాబీ జ్ఞాపకార్థం 13సిమెంట్ బల్లలను గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామంలోని ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసినట్లు దుర్గం ఖాధర్‌సాహెబ్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.తమ కమిటీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఖాధర్‌సాహెబ్ యూత్ కమిటీ ద్వారా
పేద ప్రజల అవసరాలు తీర్చే విధానంలో ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్.రియాజ్,ఖాజా,నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లు బద్ధలైయ్యే కుంభకోణాలు

**రూ.5వేలకోట్ల కుంభకోణం**

**జగన్ నుంచి కార్పొరేషన్ సర్వేయర్ వరకు వాటాదారులు**

**వైఎస్ కుటుంబం బాండ్లపై రూ.10 నుంచి 50వేలకోట్లు దోపిడి**

**రైట్ ఇన్‌ఫర్మేషన్ ఉన్నట్లా లేనట్లా**

**తిరుపతికి ప్రధాన సూత్రధారులు భూమా కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డిలే**

నెల్లూరు డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం తిరుపతి పట్టణంలో కొత్తమాస్టర్ రోడ్లను వేయడం జరిగిందని, ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) బాండ్స్ రోడ్ల వెడల్పుల చేసేటప్పుడు ఆస్తులు, భూములను కోల్పోయేవారికి, ప్రభుత్వం డబ్బులు చెల్లించదని, దానికి బదులుగా టీడీఆర్ బాండ్స్‌ని ఇస్తుందని, వాటితో ఆస్తికి సంబంధించిన యజమానులు లబ్దిపొందుతారని, వాటిని అడ్డుపెట్టుకుని దాదాపు రూ. 4వేల కోట్ల నుండి 5వేలకోట్లను ప్రస్తుత టీటీడీ చైర్మన్ భూమా కరుణారెడ్డి, ఆయన సుపుత్రుడు భూమా అభినయ్‌రెడ్డిలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆనం విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నుంచి చిత్తూరు వరకు ఉన్న ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో టీడీఆర్ బాండ్ ఎక్కడెక్కడ ఇష్యూ అవుతుందో, ఆయా చోట్లలో ఈ కుంభకోణం జరిగిందని ఆయన వెంకటరమణారెడ్డి ఆరోపించాడు. టీడీఆర్‌లకి ఎవరెవరికి ఇచ్చారో తెలియచేయాలని ఆర్టీయాక్ట్ పెడితే అక్కడ నుంచి ఎలాంటి సమాచారం రాదని ఆయన ఖరాఖండిగా చెప్పారు. అందుకు ప్రధాన కారణం అక్కడ కరుణారెడ్డి, అభినయ్‌లు ఇద్దరు మీడియేటర్లు ఉన్నారు కాబట్టే రాదన్నారు. కరుణాకర్‌రెడ్డి దోపిడీని నువ్వు దాచిపెడితే దాగదని ఇక్కడ ఆనం వెంకటరమణారెడ్డిని ఉన్నాడని, మీ అవినీతిని వెలికితీసే దమ్ము నాకుందన్నారు. ఆ రుజువులను మీడియాకి ఆనం చూపించారు. గత రెండేళ్ళలో 342 టీడీఆన్ బాండ్లను ఇద్దరు మీడియేటర్లు ఇష్యూ చేశారని, కరుణాకర్‌రెడ్డి నీ జాతకమంతా నా దగ్గర ఉందన్నాడు. తిరుపతి కార్పొరేషన్‌లో పాతరోడ్లను వెడల్పు చేసేందుకు 2లక్షల 85వేల 406.5 స్క్వేర్‌యార్డ్స్‌ని, వాటి విలువ రూ.1013కోట్ల 12లక్షల 58వేల 85రూపాయలని ఆనం తెలిపారు. ఇది ఒక్క అగ్రికల్చర్, రెసిడెన్షియల్‌ల ధరల విలువ మాత్రమేనని ఆయన వివరించాడు. ఆ విలువకి నాలుగురెట్లు ధర కమర్షియల్‌కి ఉంటుందని వెంకటరమణారెడ్డి వెల్లడించాడు. రూ.4052కోట్లు 50లక్షలు 35వేల 430ల విలువ ఉన్న బాండ్లను ఇచ్చారన్నారు. కంచి రాము దగ్గర టీడీఆర్ బాండ్ నంబర్ 1012/00356, 3113 స్క్వేయర్ యార్డ్స్‌ని వీరు తీసుకున్నారని, దాని విలువ రూ.49వేలని, దాని ప్రస్తుత విలువ రూ. 61కోటి 2లక్షల 1017వేల 606కి టీడీఆర్ బాండ్‌లో వేశారని తెలిపాడు. కంచి రాముకి ఇచ్చినది కమర్షియలే కాదని, అది రెసిడెన్షియలేనని దాని విలువను ఇచ్చి ఇద్దరు మీడియేటర్లు కమర్షియల్ ధరలని అప్పచెపుతూ కోట్లాది రూపాయల కుంభకోణానికి అబ్బా, కొడుకులు పాల్పడ్డారని ఆయన విమర్శించాడు. కొంకాచిన్నగుంట ఆప్రాంతం కమర్షియలే కాదని, తిరుపతిలో ఎవరిని అడిగినా చెపుతారని, అది మొత్తం డిస్ప్యూట్ ఉందని చెప్పాడు. అక్కడ కొన్ని మఠాలకి సంబంధించిన భూములు, పేరుమోసిన వైసీపీ రెడ్డిల భూములు ఉండడంతో ఆ ప్రాంతాన్ని చెందిన వ్యవసాయభూమిని, కమర్షియల్ కిందకి ఇద్దరు మీడియేటర్‌లైన కరుణాకరెడ్డి, అభినయ్‌రెడ్డిలు మార్చేశారని దుయ్యబట్టారు. కె వెంకటరమణారెడ్డి టీడీఆర్ బాండ్ నంబర్ 00320రూ. 4243 స్క్వయర్‌యార్డ్స్‌కి రూ.28వేలు విలువకట్టి, రూ.13కోట్ల 42లక్షల 19వేల 400ల ఇవ్వాల్సిన వ్యక్తికి రూ.53కోట్ల 72లక్షల 72వేల 453 కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డిలు ఎకరాకి ఇంత నగదును ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించాడు. హైదరాబాదులోని కోకాపేటలో హెచ్‌ఎంబిఏ వేలంపాటలో భూమి విలువ ధర సుమారు రూ. 73కోట్లకు పోయిందని, కరుణాకర్‌రెడ్డి కోకాపేట కన్నా, తిరుపతిలో భూముల ధరలు ఎక్కువ ఉన్నాయని టీడీపీ అడుగుతోందన్నారు. మీరిద్దరు కమర్షియల్ టీడీఆర్ బాండ్లు ఇచ్చినప్పుడు, ఇచ్చినవారికి కనీసం ల్యాండ్ కన్వర్జేషన్, లేఅవుట్ కాని ఉందాని ప్రశ్నించాడు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ్ముడి బిడ్డైన ఆశ్రితరెడ్డికి 60సెంట్ల భూమికి, రూ.32కోట్లు, పెద్దిరెడ్డి బినామీ అయిన కాకుగుంట అన్నపూర్ణ రూ.27కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. తిరుపతి మాస్టర్‌ప్లాన్ రోడ్లకోసం ప్రత్యేకంగా కొంతమంది సభ్యులతో కూడిన ఈ మాస్టర్‌ప్లాన్ కమిటీని కరుణాకర్‌రెడ్డి వేశాదని, అందులో చింతాలచెన్నూరు గోపి, డి మురళి, అమర్ రామారావు మిగతా అందరూ కార్పొరేటర్లన్నారు. మాస్టర్‌ప్లాన్‌లో సభ్యుడైన, కరుణాకర్‌రెడ్డికి పెద్దబ్రోకర్ అయిన మురళికి సంబంధంలేని భూమికి ఆయన జీపిఏ హోల్డర్ అని ఆబాండ్ నంబర్ 00062, 14-02-2020 తారీఖున జీపిఏ ఇచ్చారని, అమరనాథ్‌కి కూడ దాని ఆనాటి విలువ రూ.10వేలన్నారు. కరక్టుగా 16నెలల్లో దానికి రూ. 12కోట్ల రూ.లక్షా 60వేలు ఇచ్చారని, అది రాకెట్ కన్నా స్పీడుగా పోతుంది



కదరా కరుణాకరా అని ఆనం ధ్వజమెత్తాడు. అసలు వాళ్ళకి భూమే లేదని, అది ఒక బ్రాహ్మణ్ కుటుంబానికి చెందినవారి భూమన్నారు. కరుణాకర్‌రెడ్డికి కమర్షియల్ భూములంటే వ్యవసాయ భూములని అర్ధమని వెంకటరమణారెడ్డి ఏద్దేవాచేశాడు. ఏపీ, తిరుపతిలో టీడీఆర్ బాండు కావాలంటే మీరు వైసీపీ ఎమ్మెల్యేలకి 40శాతం డబ్బులు ఇస్తే మీకు అవి దొరుకుతాయని ఆనం చెప్పారు. టీడీఆర్ బాండు మీకు వచ్చినా మీరు ఆ భూమిని అమ్మేదానికి లేదని, వాటిని ఎమ్మెల్యే బ్రోకర్లు మాత్రమే అమ్మాలన్నారు. ఈ లెక్కన తిరుపతి పట్టణంలో కరుణాకర్‌రెడ్డి బ్రోకర్ల ద్వారా ప్రీమియంతో రూ.2వేలకోట్ల మేర దోచుకున్నాడని ఇది 'జగ'న్‌మెరిగిన సత్యమని ఆయన ఉద్ఘాటించాడు.తిరుపతిలో టీడీఆర్ బాండ్లపై కార్పొరేషన్‌కి విచారణకి ఒక కమిషన్ వేశారని, దానికి ఒక రిటైర్డ్ డిఐజి వచ్చాడని ఆ కమిటీ ఏమైందన్నారు. ఆ వివరాలు బయటకి వస్తే వైఎస్ కుటుంబం ఏపీలో టీడీఆర్ బాండ్ల ద్వారా రూ.10నుంచి రూ. 15వేలకోట్లు దోపిడి చేసిందనే విషయం తేటతెల్లం అవుతుందని ఆనం తెలిపారు. రూ.5వేల కోట్లు ఒక్క తిరుపతి అంటే విశాఖపట్నం, నెల్లూరు,రాజమండ్రి, తునిలలో పరిస్థితులు ఏమిట న్నారు. దానికి ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి టీడీఆర్‌పై ఒక కమిటీ వేయండని 30-10-2023 తారీఖున ఈ కమిటీ డిసైడ్ చేస్తాదని చెప్పిందని, దోచేయా ల్సింది దోచేసి, ఇప్పుడు ఈ లేఖ ఇచ్చావ్, ఇప్పుడు ఇందులో నువ్వుఇరుక్కుంటావాని అనినేను నిన్ను అడుగుతున్నానని వెంకటరమణారెడ్డి ప్రశ్నించాడు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వీటన్నిం టిపై విచారణ వేస్తామని,ఈ కుంభకోణంలో ఉన్నకరుణాకర్‌రెడ్డితోపాటు శ్రీలక్ష్మక్కనిన్నుకూడామరో సారి రాజమండ్రిజైలుకిపంపుతామనిఆనంహెచ్చరించాడు.

## బోగోలు మండలంలో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన



**బిట్రగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని చెంచులక్ష్మీపురం, నాగులవరం, విశ్వనాధరావుపేట గ్రామాలలో శుక్రవారం వ్యవసాయ శాస్త్ర తెగుళ్ళ విభాగానికి చెందిన డాక్టర్ టి.మధుసూదన్, జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ జి.ఎల్.మాధవి, ఎవో వి.గీతాకుమారిలు మండల వ్యవసాయాధికారి విజయలక్ష్మితో కలిసి వరి పొలాలను సందర్శించారు. ముఖ్యంగా నాటిన వరి పొలాలు, బిపిటి 5204, కెఎన్‌యం 16, 38 రకాలు 15 నుండి 20 రోజులకు ముంపునకు గురయ్యాయని అధికంగా వున్న నీటిని తొలగించాలని సూచించారు. ఎరువులు ఎకరాకు 20 కేజిల యూరియా, 20 కేజిల పోటాషిణిని నీటిని తొలగించిన తర్వాత పిచికారి చేయాలన్నారు. ఇది మొక్కల ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. కార్బనడిజం మందును లీటరు నీటికి ఒక గ్రాము చొప్పన ఎరువుల తర్వాత వేస్తే తెగుళ్ళను నివారించుకోవచ్చునన్నారు. వేరుశనగ సాగు చేస్తున్న పొలాల నుండి కూడా రైతులు నీటిని తొలగించుకుంటూ పూత దశలో జిప్సంను ఎకరాకు 200 కేజిలు మొక్కలు మొదటలో వేస్తే గింజ పటుత్వం పెరగడంతో నూనె శాతం పెరుగుతుందని రైతాంగానికి తెలియజేశారు.

## విద్యుత్ పనులు 90 శాతం పూర్తి



**బుచ్చి డిసెంబర్ 8 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ తదితర ప్రాంతాలను ట్రాన్స్‌కో ఇఇ విజయ్‌కుమార్‌రెడ్డి, ఏడి శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా కూడా పునురుద్ధించినట్లు ఆయన తెలిపారు. కొన్ని చోట్ల చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని చోట్ల స్తంబాలు నీళ్ళలో పడిపోవడం ,లైన్లు తెగిపోవడం జరిగిందని అటువంటి చోట్ల తమ సిబ్బంది ఎంతో శ్రమపడి స్తంబాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునురుద్ధించడం జరిగిందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం సబ్‌స్టేషన్ పరిధిలో పనులు వేగవంతంగా జరిగాయని ఆయన పేర్కున్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## పంచాయితీ పాలనపై సర్పంచ్‌లకు,సెక్రటరీలకు అవగాహన



**బుచ్చి డిసెంబర్ 8 ప్రభాతవార్త :** పంచాయితీపాలనపై సర్పంచ్‌లకు,సెక్రటరీలకు ఎంపిడిఒ పెంచలశ్యామ్, ఇఒపిఆర్‌డి రాంమోహన్ ఎంపిడిఒ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పెంచలశ్యామ్ మాట్లాడుతు గ్రామ పంచాయితీలలో కోర్టు కేసులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. పంచాయితీలో ప్రజలకు నోటీసులు ఇచ్చే సమయంలో వారికి సెక్షన్స్ పరంగా నోటీసులు ఇవ్వాలని సూచించారు. అలా సెక్షన్లు ఇవ్వనందున వారు కోర్టుకు అప్రోచ్ అవుతున్నారని తద్వారా సెక్రటరీలకు ఎంతో సమయంలో వృదా అవుతుందని తెలిపారు. పంచాయితీ పాలనకు సంబంధించిన పలు అంశాలను ఆయన సర్పంచ్‌లకు,సెక్రటరీలకు వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్‌లు, సెక్రటరీలు పాల్గోన్నారు.

## 12న ఎన్‌ఆర్‌ఇజిఎస్ ప్రజావేదిక

**బిట్రగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త :** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 12వ తేదిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సామాజిక తనిఖీల అనంతరం ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి రాక

**బుచ్చి డిసెంబర్ 8 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగే ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపీణి చేసే కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శనివారం హాజరౌతున్నట్లు ఇన్‌చార్జి ఎంపిడిఒ మంజల తెలిపారు. శనివారం మధ్యహ్నం 3.30 నిమిషాలకు శాసనసభ్యులు హాజరై కిట్లు పంపీణి చేస్తారని ఆమె చెప్పారు. ఈకార్యక్రమానికి ప్రజాప్రతినిదులు,అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

## సాయి మందిరం ఆధ్వర్యంలో 11న కార్తీక మాస వనభోజనాలు

**బిట్రగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త :** బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఈ నెల 11వ తేదిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు కార్తీక మాస సహపంక్తి భోజనాలు నిర్వహించబడతాయని ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్ తెలిపారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ఈ సహపంక్తి భోజనాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సాయి సేవకుల తరపున ఆయన కోరారు.

## పిల్లలకు రూ.15 వేలు ఆర్థిక సహాయం చేసిన సిద్దార్ధ, రూపశ్రీ దంపతులు




**కావలి రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కావలి వెంగళరావునగర్‌కు చెందిన బి. జాలిరెడ్డి కుమారుడు, కోడలు సిద్దార్ధ మణికంఠ, రూపశ్రీ దంపతులకు కమల పిల్లలు (బాబు, పాపు) పుట్టిన సందర్భంగా శుక్రవారం సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు 15 వేల రూపాయలను సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబు, ఎం.వి.ఎన్.ప్రసాదరావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అజిత్‌బాబు, ప్రసాదరావులు మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులైన సిద్దార్ధ మణికంఠ, రూపశ్రీలకు కమల పిల్లలు జన్మించడం ఎంతో సంతోషంగా వుందని ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు 15 వేల రూపాయలు సహాయం చేసి గొప్ప మనసు చాటుకున్నారన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలిపారు. వారికి జన్మించిన కమల పిల్లలకు ఆ భగవంతుని ఆశీస్సులతో పాటు ఆయురారోగ్యాలు కలగాలని మనసారా భగవంతుని ప్రార్ధిస్తున్నామని తెలిపారు.

## పంపిణీ సజావుగా సాగాలి



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** పేదలకు అందిస్తున్న రేషన్ విషయంలో ఎండీయూ డ్రైవర్లు సకాలంలో పంపిణీ చేసేలా దృష్టి పెట్టాలని డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ అన్నారు. కోవూరు మండలం పాటూరు, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న రేషన్ పంపిణీని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి తప్పనసరిగా వేళలు పాటించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

## తుఫాన్ బాధితులకు పసుపులేటి నిత్యావసర సరుకులు పంపిణీ



**కావలి రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఇళ్ళలోకి నీరు వచ్చి గత నాలుగు రోజులుగా ఏ పని చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న కావలి బుడమగుంట గిరిజన కాలనీలోని బాధితులకు పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ శుక్రవారం నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఎల్లవేళలా అన్ని విధాల అండగా వుంటానని వారికి పసుపులేటి సుధాకర్ భరోసా కల్పించారు. తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న తమకు నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేసిన పసుపులేటికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి టీం సభ్యులు పాల్గొన్నారు.

## శ్యాంసన్ కుటుంబానికి 50 వేలు ఆర్థిక సహాయం



**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కావలి పట్టణ అరుంధతీయవాడకు చెందిన మృతుడు శ్యాంసన్ కుటుంబానికి ఎంఆర్‌ఎఫ్ టైర్ డీలర్ మార్తళ చెన్నారెడ్డి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కావలి ఎల్‌ఐసి కార్యాలయం సమీపంలో రోడ్డు పక్కన టైర్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్న శ్యాంసన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. చెన్నారెడ్డి షాపు ముందు వున్న టైర్ మెకానిక్ శ్యాంసన్ మృతి చెందడంతో మానవత్వంతో ఆర్థిక సహాయం అందజేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలి

**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కావలి పట్టణ ఆంధ్ర కేసరి మున్సిపల్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఎపిసిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం కావలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటేరు శ్రీనివాసరావు, మహిళా ప్రెసిడెంట్ మమోలా, స్టీరింగ్ అండ్ మోనటరింగ్ సభ్యుడు కృష్ణారావు, అవినాష్, వెంకట కృష్ణ, నాయబ్ రసూల్, రోహిణి, ఎస్.కె.మస్తాన్‌లు పాల్గొని మాట్లాడారు. చెడు అలవాట్లకు దూరంగా వుంటూ స్త్రీలను గౌరవించి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తూ గుడ్డ సంచులను వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంగిశెట్టి నరసింహ



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** గంగిశెట్టి నరసింహను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాయల్ కాప్స్ తరుపున రాయల్ కాప్స్ ఫౌండర్, చౌర్మన్ బోళ్ల దేవినాయుడు నియమించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు తమకు ఆన్‌లైన్ ద్వారా అందిందని నరసింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కాపుల అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాపులు అందరూ సమైక్యంగా ఐక్యమత్యంగా ఉండేందుకు అందరిని ఒక తాటిపై నిలబెట్టినందుకు తన శక్తివంతంగా కృషి చేస్తూ వీఇని రాజకీయంగా చైతన్యం కల్పించేందుకు పాటుపడతానని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తానన్నారు. కాపులందరూ ఒకే కటుంబంగా మెలగాలని అందరికి తాను ఆదర్శప్రాయంగా ఉంటానని ప్రమాణం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

## అంగన్‌వాడీపోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరణకు గడువు 19వరకు



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలోని వివిధ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులు భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈనెల 19వ తేదీ లోగా పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు అర్హత కలిగిన ధృవీకరణ పత్రాలను జతచేసి ఈనెల 19వ తేదీ లోపు అందజేయాలని జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ కే.హేన సుజన్ ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 12 ఐసీడీఎస్, ప్రాజెక్టుల పరిధిలోని 11 అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, 55 అంగన్‌వాడీ హెల్ఫ్‌ర్స్ పోస్టులకు చేసేందుకు ఈనెల 9వ తేదీ నుండి అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించి ఈనెల 19వ తేదీ సాయంత్రం లోపల అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు అందజేయాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ పంచాయతీ లేదా వార్డు పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయంలో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పదో తరగతి పాసై జులై 1వ తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని అన్నారు. స్థానిక వివాహిత మహిళా అయి ఉండాలని, అవివాహితులు అనర్హులని ఆమె వివరించారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టుల ఎంపిక పక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రూరల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు జరుగుతుందని, కావున తమ ప్రాంతంలో ఖాళీగా ఉన్న పోస్టులకు ఏ కులం నిర్ణయించబడింతో సదరు కులము వారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె స్పష్టం చేశారు. ఎస్సీ,ఎస్టీ హ్యాబిటేషన్స్‌లోని పోస్టులకు వారు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులని అన్నారు. ఈ పోస్టులకు పదో తరగతి పాస్ కాబడిన వారు ఎవరు లేని యెడల తదుపరి తరగతుల వారు అర్హులని అన్నారు. 21 సంవత్సరాల నిండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, అప్పర్ ఏజ్ నందు మినహాయింపు లేదని, 12 ఐసీడీఎస్ ప్రాజెక్టుల వారీగా నియామకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంబంధిత సీడీపీఓలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ హెల్ఫ్‌ర్స్ ఖాళీల వారీగా ప్రత్యేకంగా పత్రిక ప్రకటన విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఖాళీల వివరాలను సంబంధిత గ్రామ లేదా వార్డు సచివాలయం నోటీసు బోర్డు నందు ప్రచురించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కలిగివుండాలి



**వరికుంటపాడు,డిసెంబర్ 8,ప్రభాతవార్త :** మండలంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్ లు తప్పని సరిగా పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కలిగివుండాలనీ ఈఓఆర్డి సికిందర్,శిక్షణ కోఆర్డినేటర్ వై.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్‌లకు ఒక్క రోజు శిక్షణ కార్యాక్రమమును నిర్వహించారు.ఈ శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్‌లో యాక్ట్ లపై అవగాహన కలిగివుండి,గ్రామ పంచాయతీలలో నిర్వహించిన విధులు,ప్రజలకు అందించాల్సిన సేవలను గూర్చి తెలుసుకొని,గ్రామ పంచాయతీలను అభివృద్ధి పధంలో ముందుకు తీసుకువెళ్ళేందుకు పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ లు కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు వెంకటకృష్ణయ్య,జిలాని,ప్రభుదాస్,బి.హరి,మౌలాలి,విష్ణు,సురేష్,సంపూర్ణ,పుష్పలత తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ నిత్యావసర సరుకుల పంపిణీ



**నెల్లూరు డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం :** మిచౌంగ్ తుఫాను బాధితులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మూడుం ోజులవ ాటు ఇందిరమ్మ కాలనీ, వైఎస ఆర్ కాలనీ, సుంద రయ్య కాలనీ, గాంధీ గిరిజన కాలనీ, రాజీవ్‌గృ హకల్ప, ఆర్టీసీ బస్టాండు, ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ప్రాంతాల్లో తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు, టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలు, బెడ్‌షీట్స్‌లను అందించామని ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అలాగే తుఫాను కారణంగా నిరాశ్రయులు అయిన వారిని ఆదుకునేందుకు రెడ్‌క్రాస్ నెల్లూరు నరసింహకొండలోని దేవరపాళెంలోని గిరిజన కుటుంబాలను గుర్తించి, వారందరికీ ఆదుకున్నామన్నారు. వరదలతో ఇబ్బందులు పడుతున్న మరో మూడు ప్రాంతాలను గుర్తించామని త్వరలో వారందరికీ కూడా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని పర్వతరెడ్డి వివరించారు.

## తుఫాన్ సమాచారం ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** జిల్లాలో తుఫాన్ ప్రభావం ఉంటుందని 10 రోజులు ముందుగానే కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం బేకాతరు చేస్తూ రైతులకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపారని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఆకుతోటలు, అరటి తోటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తుఫాన్ వలన రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో రైతులకు సంబంధించిన పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఇనమడుగు గ్రామంలో 150 ఎకరాలకు పైగా ఆకుతోటలు, అరటితోటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. చేతికి వచ్చిన పంట ధ్వంసం కావడంతో రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ముందుగా సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తుఫాన్ విపత్తుల దృష్ట్యా రాష్ట్రానికి రెండు విడతలుగా 950 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య దోరణితో రైతులను ఆదుకోలేక పోవడం దారుణంగా ఉందన్నారు. అన్నదాతలను నిర్లక్ష్యం చేసినటువంటి ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించిన దాఖలాలు లేవన్నారు. ఈ గ్రామంలో ఆకుతోట రైతులు కౌలుకు తీసుకుని సాగుచేస్తున్నారని, ఎకరానికి 4 లక్షల పైగా ఖర్చు చేయడంతో రైతుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకుని వారికి ధైర్యం చెప్పాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులను పంపి యుద్ధప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనాలు వేసి సకాలంలో వారికి నిధులు అందేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సురేంద్రరెడ్డి, ఆంజనేయరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు సుభాషిణి, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కె. శ్రీనివాసులు, మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య, ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షుడు పెంచల్‌రెడ్డి, నేతలు చక్రవర్తి, సుబ్బారావు, అశోక్‌రెడ్డి, నాగరాజు, మురళీ ఉన్నారు.

## తుఫాన్ వలన నష్టపోయిన వారికి పరిహారం అందించాలి



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ కారణంగా వరదల్లో నష్టపోయిన రైతులకు, పేదలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని సీపీఎం జిల్లా కమిటీ అధ్యక్షులు శేషయ్య పేర్కొన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీటిలో నారుమడులు , నాట్లు వేసిన రైతులు ఎకరాకు 10 వేలకు పైగా నష్టపోయారన్నారు. ప్రధానంగా పంట కాలువలు ముందుచూపుతో పూడిక తీయకపోవడం వలన ఈ వర్షం నీరు పారక రైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని , పేద ప్రజలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ ఎం. పద్మజకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎస్‌కే బాబు, సుబ్బారావు, ఖాదర్‌బాషా, బుజ్జయ్య, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, మస్తాన్, తదితరులు ఉన్నారు.

## కులగణన సర్వే పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెలలో ప్రారంభించనున్న కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించేలా వలం టీర్లు సచివాలయ ఉద్యోగులు ప్రత్యే క దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరు మండలం గంగ వరం గ్రామ సచివాలయంలో ఈ కులగణనపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ కులగణనకు సంబంధించి ఎటువంటి పత్రాలు ఇవ్వనవసరం లేదన్నారు. ప్రజలు తెలిపిన కులం ఆధారంగానే ఈ సర్వేలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేకు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, పంచాయతీ కార్యదర్శి కరుణ, తదితరులు ఉన్నారు.

## పురాతన వాటర్ ట్యాంకు తొలగించండి



**సైదాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల పక్కనే శిథిలా వస్థలో ఉన్న పురాతన వాటర్ ట్యాంకును అధికారులు వెంటనే తొలగించాలని ఏఐఎస్‌ఏ విద్యార్థి సంఘం జాతీయ వైస్ సెక్రటరీ సర్దార్ షఫీ హారన్ తెలిపారు. వాటర్ ట్యాంకు సమీపంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. షఫీహారన్ మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా శిథిలా వస్థలో ఉన్న ఈ వాటర్ ట్యాంకును అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. దీని వలన స్కూల్ విద్యార్థులకు ప్రమాదం పొంచిఉందని అన్నారు. అలాగే రామసాగరం గ్రామానికి విద్యార్థులకు అనుకూలమైన టైమ్‌లో ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా మార్చాలని ఆర్టీసీ డీఎంను కోరారు.

## వైద్యశాలలో చికిత్స పొందుతున్న నజీర్‌ని పరామర్శించిన మాలేపాటి




**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కావలి పట్టణ 3వ వార్డుకు చెందిన నజీర్ అనారోగ్యంతో నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. త్వరగా ఆరోగ్యవంతుడుగా కోలుకొని రావాలని కోరారు.

## ఆదానిపోర్టు ఆధ్వర్యంలో గ్రామాలకు త్రాగునీరు



**ముత్తుకూరు,డిసెంబర్8,ప్రభాతవార్త :** ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగింది.గత మూడు రోజులుగా గ్రామాల్లో నీటిసరఫరాను కొనసాగించారు.మిచౌంగ్ తుఫాన్ కారణంగా ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనడంతో ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజెరావు సూచనల మేరకు వాటర్ డిపార్ట్మెంట్ తమ ట్యాంకర్ల ద్వారా కృష్ణపట్నం,గోపాలపురం,కావాలి దళితవాడ,వల్లూరు,ముత్తుకూరు పరిసర ప్రాంతాల్లో నీటిని సరఫరా చేయడం జరిగింది.ఆదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక భాద్యతలో భాగంగా ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని సీఈవో ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ మేనేజర్ రేవు శివయ్య,వాటర్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలి



**కావలి రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త** విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రీడలలో ఉత్సాహంగా పాలొ నాలని విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల ఇంట్రా మోరల్స్ స్పోర్ట్స్ మీట్ శుక్రవారం జరిగింది. జవహర్ భారతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఫిజికల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆర్.మాల్యాద్రి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్ర మంలో జెబి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం క్రీడా జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా జవహర్ భారతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వంశీమోహన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో పాల్గొం టారన్నారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డిలు విజేతలకు మెడల్స్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యం.శ్యామ్యూల్‌రాజ్, డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, క్రీడా సహాయకులు సి.హెచ్.మణికంఠ, బ్రహ్మయ్య, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వీపర్ తొలగింపు పై డిప్యూటి డిఈఓ విచారణ



జలదంకి,డిసెంబర్ 8,ప్రభాతవార్త : జలదంకి మండలం రామవరప్పాడు హరిజనవాడ ప్రాథమిక పాఠశాల స్వీపర్ తొలగింపు పై శుక్రవారం కావలి డిప్యూటి డిఈఓ కె.రఘురామయ్య విచారణ చేపట్టారు.ఆమె విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ పాఠశాల విద్యాకమిటి తీర్మానించి గతంలో తొలగించింది .దీనిపై స్వీపర్ యం.దేవి ఉన్నతాధికారులను ఆశ్రయించింది.ఈ వైనం పై డిఈఓ విచారణకు ఆదేశించ చగా డిప్యూటి డిఈఓ రఘురామయ్య పాఠశాలలో విచారణ జరిపారు.జరిగిన విషయం పై విద్యాకమిటీ తో మా ట్లాడారు.ఈ మేరకు వ్రాత పూర్వక సమాధానాన్ని అందుకున్నారు.అలాగే తొలగించిన స్వీపర్ కూడా జరిగిన విషయం గూర్చి వ్రాత పూర్వకంగా సమాధానం ఇచ్చింది. అనంతరం విచారణ నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని డిప్యూటి డిఈఓ రఘురామయ్య తెలిపారు.విచారణలో ఎంఈఓ శ్రీధర్,ప్రధానోపాధ్యాయుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయండి ..



**వరికుంటపాడు,డిసెంబర్ 8,ప్రభాతవార్త :** ఓటర్ల లిస్టలలో మార్పులు -చేర్పుల కోసం వచ్చే దరఖాస్తులను బిఎల్‌వో లు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు చేయాలనీ తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున అన్నారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి,ఓటు హక్కు కల్పించేందుకు బిఎల్‌వో కృషి చేయాలన్నారు.అలాగే వచ్చిన ఫారమ్-6,ఫారమ్-7 లకు సంబందించిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో విచారించి,ఆన్‌లైన్‌లో నమోదు చేయాలనీ సూచించారు.ఎన్నికల కమీషన్ నియమ,నిబంధనలు అనుసరించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బిఎల్‌వోలు విధులు నిర్వహించాలనీ తెలిపారు.ఈ కార్యక్రమములో బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త** : విజయనగరం జిల్లా రాజీవ్ స్టేడియంలో ఈ నెల 11,12,13 తేదీల్లో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు కోవూరులోని పచ్చిపాల రామనాధమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకటసుబ్బమ్మలు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చర్యలు తీసుకుని తమ పాఠశాల పేరుప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ఫిజికల్ డైరెక్టర్ దేవిక మాట్లాడుతూ ఈ బాక్సింగ్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థినులు అండ్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో ఎంపికయ్యారన్నారు. గతంలో కూడా తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు 18 మెడల్స్ సాధించి పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కె. భారతి గీతామాధురి, తదితరులు ఉన్నారు.

## రైతులు వ్యవసాయ శాఖ సలహాలు పాటించాలి



కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త : ప్రస్తుతం మండలంలో వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తప్పక పాటించాలని కోవూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండలస్థాయి వ్యవసాయ మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని ఈ విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో పంటలు వేసే రైతులు వ్యవసాయ శాఖ ఇచ్చే సమాచారాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, వ్యవసాయాధికారిణి ఇందిరావతి పలు సూచనలు చేశారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ నేడు



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీకి వీలు పడే కేసులన్నింటినీ ఈ లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించు కోవచ్చ న్నారు. కక్షిదారులు కూడా సహకరించి పెండింగ్ కేసులను పరిష్కరించు కునేందుకు సహకరించాలన్నారు.

## యువత ఓటు హక్కుపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త** : ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు అనేది అత్యంత విలువైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల విద్యార్థులకు ఓటు నమోదు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వారి వారి పరిధిలో ఉన్న పోలింగ్ బూత్‌లో ఫామ్-6లో తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. శనివారంతో ఈ ఓటు నమోదు ప్రక్రియ పూర్తవుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇంకా ఎవరైనా అర్హత ఉండి ఓటు నమోదు చేసుకోని వారు తప్పనిసరిగా శనివారం ఈ ఓటు నమోదు ప్రక్రియను చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## నగరంలో ముమ్మరంగా సహాయక చర్యలు



**నెల్లూరు,డిసెంబరు8 ప్రభాతవార్త-విద్య** తుఫాను ప్రభావానికి దెబ్బతిన్న నగరంలోని అనేక వార్డుల్లో నెల్లూరు నగర తాశీల్దార్ నిర్మలానంద బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరంలోని స్థానిక 5వ డివిజన్ పాతచెక్‌పోస్టు, బర్మషాల్‌గుంట,అహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో పెనుగాలులకు ఇండ్లపై చెట్టు పడిపోయిన బాధితులకు సహాయం అందించారు. స్థానిక విఆర్ఓ రాజేష్, సచ్చివాలయ అధికారి గొడ్డి సుభాష్‌లు దగ్గరుండి పడిపోయిన చెట్లను నరికించి రోడ్లను క్లియర్ చేశారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతు తాశీల్దార్ నిర్మలానంద బాబు ఆదేశాల మేరకు పడిపోయిన చెట్లను తోలగించటం జరిగిందన్నారు. తుఫాను సమయంనుండి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించటంలో, వారిని సౌకర్యాలు కల్పించటంలో శక్తివంచన లేకుండా కృషిచేశామనాన్నరు. మిగతా ప్రాంతాల్లో పడిపోయిన చెట్లను వీలైనంత త్వరగా తొలగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచ్చివాల సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే బలం



**నెల్లూరు డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీకి అండదండ, బలం, బలహీనత కార్యకర్తలేనని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 6, 7వ డివిజన్ జీనిగలవారివీధిలో ఉన్న టీడీపీ కార్యాలయంలో టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌తో కలిసి నారాయణ బూత్ కన్వీనర్లు, బిఎల్‌ఏలు, టీడీపీ నాయకులతో ఓటర్ల జాబితాపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ టీడీపీ శ్రేణుల శ్రేయస్సే ధ్యేయంగా అధిష్టానం నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా శ్రేయస్సుకోసం టీడీపీ శ్రేణులు అహర్నిశలు శ్రమించాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరు పని చేయాలని ఆయన కోరారు. అన్ని డివిజన్ల పరిధిలో ఓటర్ల జాబితాపై సమగ్ర పరిశీలన చేపట్టాలన్నారు. అదేవిధంగా నూతన ఓటర్ల చేరిక, చేర్పులు, మార్పుల గురించి ప్రజలతో చర్చించాలన్నారు. ఎవరికి ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, పమ్మిడి రవికుమార్‌చౌదరి, బిఎల్‌ఏలు, బూత్ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

## తల్లడిల్లుతున్న రైతులు

**నెల్లూరు డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** రైతులకు అండగా నిలబడాల్సిన సమయంలో వైసీపీ ప్రభుత్వం, అధికారులు సైతం వారి పట్టించుకోకపోవడం బాధకరమని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన సత్యకుమార్ విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వరిసాగుకు సకాలంలో వేసిన పంటకు నీరు అందించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరిసాగు చేయలేక, నీరు అందక కరవు విలయతాండవం చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చూసినా వేల హెక్టార్లలో వరి పంటలు పండిస్తున్నారని, అయితే ఈ రాష్ట్రంలో మాత్రమే వరిసాగు అతితక్కువగా మోతాదులో సాగు నమో దైందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న యూరియా, నాణ్యమైన విత్తనాలను రైతులకు సకాలంలో అందిచకపోగా, రాష్ట్ర ప్రభుత్వ ఇస్తున్న కాస్తో కూస్తో ఇస్తోన్న విత్తనాలు, యూరియాపై జగన్ ఫోటో పెట్టుకుని తాము అందిస్తున్నట్లుగా చెప్పుకోవడం, ఈ ప్రభుత్వానికి సిగ్గుగా అనిపించడంలేదని సత్య కుమార్ విమర్శించాడు. ఈ జిల్లాలో ఎన్నో ఎకరాల్లో పంటలు మిచౌంగ్ తుఫాను సందర్భంగా వరినాట్లు, వరిపంట దెబ్బతిన్నా పట్టించుకునే నాధుడే లేదన్నారు. 2000లో స్వర్ణముఖి కర్లకట్టను పరిశీలించేందుకు వెళ్ళినా అక్కడ పనులను జరగకుండా గతంలో ఆపేసింది జగన్ అని గుర్తుచేశారు. వరికి రూ. 30వేలు తక్షణమే చెల్లించాలని, దాంతో అరటి, బొప్పాయి, రొయ్యలు దెబ్బతిన్న ప్రతి పంటకి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశాడు. కర్నూలులో వరద కారణంగా అనేక ఇళ్లు దెబ్బతిని ఉంటే అక్కడ ఏమి నష్టం జరగలేదని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నెల్లూరు నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి 2015లో వెంకయ్యనాయుడు కేంద్రమంత్రిగా ఉన్న కోట్లాది రూపాయలు కేంద్రం నుంచి నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఒక్కరూపాయి విడుదల చేయలేదన్నారు. తుఫాను ఉందని వాతావరణ ముందస్తు హెచ్చరికలు చేసినా సీఎం జగన్, అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో వేలాది ఎకరాల్లో వరిపంట నీట మునిగిపోయిందన్నారు. దీంతో ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో వరద బాధితులకు కనీసం ఆహారం, మంచినీళ్ళు పునరావాసం కూడా కల్పించేలేదని ఆయన ఆరోపించాడు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పంటల భీమా కింద రూ. 556కోట్ల విలువైన క్లైయిమ్‌లను చెల్లించినా, జగన్ పంటల భీమాని గాలికొదిలేసిందన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో తప్ప మరెక్కడా కనిపించని జగన్‌కి రైతులు, ప్రజలు కష్టాలు ఏమి తెలుస్తాయన్నారు. తక్షణమే వరద బాధితులకు, వరిపంట నష్టాలను బేరీజు వేసి పరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పుట్టేటి సురేంద్రరెడ్డి, కందికట్ల రాజేశ్వరి, వంశీధర్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, యర్రబోలు రాజేష్, గడ్డం విజయకుమార్, బైరి శ్రీనివాసులు, చిలకా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను సందర్శించిన తహశీల్దార్

ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని తిరుమలాపురం,వెంగల్‌రావునగర్ గ్రామ సచివాలయాలను ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది 100'%బయోమెట్రిక్ కలిగి ఉండాలని వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు.సిబ్బంది డ్రస్‌కోడ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.సచివాలయ రికార్డులను పరిశీలించిన ఆయన గ్రామ భూసర్వేలలో వచ్చే అర్జీలను మండల అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి రైతులకు తగిన విధంగా సహాయ పడాలని సూచించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో వెంకట్,సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు 80శాతం రాయితీతో విత్తనాలు



**సైదాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు రైతులకు 80 శాతం రాయితీపై విత్తనాలు ప్రభుత్వం అందించడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని కలిచేడు, తుమ్మలతలుపూరు, దేవరవేమూరు గ్రామాల్లో దెబ్బతిన్న వరినారు మడులు ప్రధాన పొలాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు 90శాతం వరి పంటలో ఉండే నీరును తీసివేయడం జరిగిందని, దీంతో పంట డ్యామేజి తగ్గుతుందని తెలిపారు. ఒక వేళ నీరు అధికంగా ఉన్నట్లయితే నీటిని పూర్తిగా తీసివేసి ఒక ఎకరానికి 20 కేజీల యూరియా, 20 కేజీల పొటాషియం వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంకట వ్యవసాయ సహాయకులు రైతులు ఉన్నారు.

## సామాజిక బాధ్యతలో హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్




**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త** కార్పొరేట్ సామాజిక బాధ్యత, సేవా రంగాలలో హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తనవంతు పాత్రను పోషిస్తోందని ఈ బ్యాంక్ కావలి శాఖ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం కావలి తుమ్మలపెంట రోడ్డులోని బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ సేవా రంగాలలో కూడా తమ ఉద్యోగులు పాటుపడుతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా తమ బ్యాంక్ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. ఈ శిబిరంలో బ్యాంక్ సిబ్బందితో పాటు 21 మంది ఖాతాదారులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారి సుమంత్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు గంధం ప్రసన్నాంజనేయులు, మంగళగిరి వేణుగోపాలరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 10న ఆర్యవైశ్య కార్తీక వనభోజనాల మహోత్సవం



**నెల్లూరు,డిసెంబరు8 ప్రభాతవార్త-విద్య** ఈనెల 10వ తేదీన(ఆదివారం) నగరంలోని స్థానిక ఎస్వీజిఎస్ కళాశాల గ్రౌండ్స్‌లో ఆర్యవైశ్య కార్తీక వనభోజనాల మహోత్ ్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వ హించ నునా ్నమని ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ పేర్కొన్నారు. శుక్రవారం నగరం లోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు సుమారు 10వేల మంది ఆర్యవైశ్య సభ్యులు, ప్రముఖులు పాల్గొనే వి ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనునా ్నమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు సామూ హి కంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, వనభోజనాల కార్యక్రమాలను సాంప్రదాయ పద్ధతంగా చేపట్టనున్నామన్నారు. జిల్లాతోపాటూ రాష్ట్రంలోని అందరూ ఈ వనభోనాల కార్యక్రమంలో పాల్గొని ఆ వాసవీమాతను సేవించి తరించి కార్యక్ర ్మాన్ని విజయవంతం చేయ్యాలని కోరారు. అనంతరం కార్తీక వనభోజనాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పేర్ల సీతారామారావు, వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం చైర్మన్ శ్రీరామ్ సురేష్, సుంకు మనోహర్, మేడ కామేశ్వరరావు, అప్పల సత్య,పెట్టుగాని సత్యం, కొమ్ము రవి, సుబ్బయ్య, పెంచలనరసింహస్వామి, హేమంత్, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

## 18సంవత్సరాలు నిండిన విద్యార్థులందరూ ఓటు నమోదు చేసుకోండి



**ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజారమేష్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఓటుహక్కు విలువను ఓటు కలిగి ఉండాల్సిన అవసరం అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు.18సంవత్సరాలు నిండిన విద్యార్థులు తమ ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలని నమోదు ప్రక్రియ మొదలు ఓటింగ్ ప్రక్రియవరకు వివరించామన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బలక్ష్మమ్మ మాట్లాడుతూ కళాశాల ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నరసింహులు,వెంకటసుబ్బయ్య,పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు వెంకయ్యగౌడ్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో జగన్మోహన్‌రెడ్డినే గెలిపించుకుందా



ఉదయగిరి,డిసెంబర్8,ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని బిట్-2 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వ హించారు.ముందుగా జెండా ఆవిష్కరణ చేసిన ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకుని వచ్చిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వలన కులమతాలకు అతీతంగా బడుగు,బలహీన వర్గాలకు నేరుగా పథకాలు అందుతున్నాయని తెలిపారు.పేదప్రజలకు తోడుగా ఉండటానికి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోని నగదు బదిలీ చేయడం ద్వారా అవినీతికి తావులేకుండా పోయిందన్నారు.విద్య,వైద్యం లాంటి కార్యక్రమాలను అత్యున్నత స్థాయిలో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోసారి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి సర్పంచ్ పాములూరి సాంబ్రాజ్యం,జిల్లా వక్స్‌బోర్డు డైరెక్టర్ యస్‌దానీ,వైస్‌సర్పంచ్ ముర్తుజాహుస్సేన్,వైసీపీ నాయకులు ఉప్పుటూరి శ్రీను,నాజర్,పెంచలయ్య ,సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు మొదలైన వారు పాల్గొన్నారు.